బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు(కేటీఆర్)ను నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, 20వ డివిజన్ కార్పొరేటర్ వాంకడోత్ బాలాజీనాయక్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కేటీఆర్‌ను బాలాజీ నాయక్ శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో నిజాంపేట్ బీఆర్ఎస్ నాయకులు స్టాలిన్‌రెడ్డి, ఎండీ.మహబూబ్ పాల్గొన్నారు. *– దుండిగల్, జూలై 16*

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్సీ

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా నిరంతరం పని చేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్సీని కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఉన్నారు. *– దుండిగల్, జూలై 16*

కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదు

కష్టపడి పనిచేసిన కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. నగరంలోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్ పారిశ్రామిక వాడలోని నువోకో కార్పొరేషన్ లిమిటెడ్ రెడీమిక్స్ కంపెనీలో రుస్తం అన్నారీ డ్రైవర్‌గా పనిచేసి మానేశాడు. అతనికి ఇవ్వాల్సిన రెండు నెలల జీతం డబ్బులను ఇవ్వడానికి ఆ కంపెనీ కాంట్రాక్టర్ శివారెడ్డి నిర్లక్ష్యం చేశాడు. దీంతో బాధిత డ్రైవర్ కార్మిక విభాగం నాయకుడు రవిసింగ్‌ను ఆశ్రయించగా.. కంపెనీ కాంట్రాక్టర్‌తో మాట్లాడి డ్రైవర్‌కు రావాల్సిన జీతం రూ.40వేలను ఇప్పించాడు. ఈ సందర్భంగా బాధిత డ్రైవర్ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు ఉన్నారు. *– కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 16*

గచ్చిబౌలిలో మొబైల్ బస్‌పాస్ కౌంటర్

గచ్చిబౌలి పరిసర ప్రాంతాల్లోని ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు, ప్రయాణీకుల కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఆర్టీసీ) మొబైల్ బస్‌పాస్ కౌంటర్‌ను గచ్చిబౌలి ట్రిపుల్‌ఐటీ బస్‌స్టాప్ వద్ద మంగళవారం ఏర్పాటు చేశారు. ప్రతిరోజు ఉదయం 10 నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఈ ప్రాంతంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఈ బస్‌పాస్ కేంద్రాన్ని అందుబాటులో ఉంచనున్నట్లు ఆ సంస్థ ఏటీఎం మహేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. *– శేరిలింగంపల్లి, జూలై 16*

ఎట్టకేలకు జగద్గిరిగుట్ట ఔట్‌పోస్ట్ చౌరస్తాకు మోక్షం

జగద్గిరిగుట్ట రోడ్డు పరిశీలిస్తున్న అధికారులు, నేతలు

జగద్గిరిగుట్ట, జూలై 16 :ట్రాఫిక్ సమస్యలకు కారణమవుతున్న జగద్గిరిగుట్ట ఔట్‌పోస్ట్ చౌరస్తా సమస్య పరిష్కారం లభించనున్నది. త్వరలో విస్తరిస్తామని జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. స్థానిక పరిస్థితులు తెలుసుకునేందుకు డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మంగళవారం పరిశీలన చేపట్టారు. కార్పొరేటర్ జగన్, ఇంజినీరింగ్, విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి తీసుకోవాల్సి చర్యలు సూచించారు. ఇరుకుగా ఉన్న ప్రాంతంలో అడ్డంకులు తొలగించి డివైడర్‌ఏర్పాటు చేసి విస్తరణ పనులు చేపడుతామని అధికారులు తెలిపారు. ఇందుకోసం రూ.48లక్షలు కేటాయించారు. ట్రాఫిక్ సమస్య తప్పేలా ఎట్టకేలకు కార్యాచరణతో స్థానికులు, వాహనదారులకు ఉపశమనం లభించనున్నది. ఏఈలు తిరుపతి, రాధాకృష్ణారెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

కొంపల్లిలో అంగన్‌వాడీ బడిబాట

కొంపల్లిలో ఐదవ వార్డు పోచమ్మగడ్డలో కౌన్సిలర్ బైరి శ్రీవిద్య ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలను అంగన్‌వాడీ స్కూల్‌కు పంపించి పౌష్టికాహారాలను అందించడంతో పాటు వారికి బడిబాటను అలవాటుపర్చేందుకు అనుగుణంగా ఉంటుందని, తల్లిదండ్రులు అంగన్‌వాడీ సెంటర్లలో తమ రెండున్నరేండ్ల చిన్నపిల్లలను పంపించాలని కోరారు. కార్యక్రమంలో పిహెచ్‌సీ డాక్టర్లు, ఆశవర్కర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, పిల్లలు వారి తల్లులు పాల్గొన్నారు. *– కుత్బుల్లాపూర్, జూలై 16*

ప్రతిఒక్కరు మొక్కలు నాటి..సంరక్షించాలి

కుత్బుల్లాపూర్, జూలై 16: ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటి... వాటిని సంరక్షించి భవిష్యత్ తరాలకు పచ్చదనాన్ని అందించాలని మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పేట్ బషీరాబాద్ పాఠశాల విద్యార్థులు వనమ హోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ రాములు, సీఐ విజయ్‌వర్ధన్, ఎస్ఐలు ప్రవీణ్‌కుమార్, రాంనారాయణ, సురేందర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి తరం పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలను అలవర్చడం అభినందనీయమని, ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామలు కావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హేమలత, కోఆర్డినేటర్ కిరణ్, దీప్తి, అకాడమిక్ డీన్ సాయిప్రసాద్, అంభిక, ఏఓ చంద్రశేఖర్, పీఈటీ గోనేపల్లి శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో నారాయణ స్కూల్ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి, ఏసీపీ రాములు, సీఐ విజయ్‌వర్ధన్ తదితరులు

బోనాలకు పకడ్బందీ ఏర్పాట్లు

కూకట్‌పల్లి చిత్తారమ్మ దేవాలయం వద్ద బోనాల ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్టారావు, కార్పొరేటర్ సత్యనారాయణ, కమిటీ సభ్యులు



ఆలయ కమిటీకి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, వెంకటేశ్ గౌడ్

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ/మియాపూర్, జూలై 16: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గ్రామ దేవతల ఆలయాల వద్ద ఆషాడం బోనాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. మంగళవారం కూకట్‌పల్లి చిత్తారమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి ఏర్పాటు పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కూకట్‌పల్లి చిత్తారమ్మ దేవాలయం వద్ద బోనాలు అమ్మవారికి సమర్పించేందుకు వేలాది మంది భక్తులు రావడం జరుగుతుందన్నారు. బోనాలతో పాటు ఘటాలను సమర్పించేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అధికారులతో సమన్వయం చేసుకుని ఆలయాల వద్ద పక్కాగా ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ దీపాలు, భక్తుల కోసం బారీ కేడ్లను ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులకకు ఎలాంటి ఆసౌకర్యం కలుగకుండా పనులు చేయాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, కమిటీ చైర్మన్ చిన్న తులసి, కమిటీ సభ్యులు ఉన్నారు.

– మియాపూర్: బోనాలను వైభవంగా నిర్వహించుకోవాలని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేడుకల నిర్వహణకు ప్రభుత్వం ఆలయాలకు తగు ఆర్థిక సాయాన్ని సైతం అందిస్తున్నదన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని అమ్మవారి ఆలయాల వద్ద ఏర్పాట్లకు, బోనాల నిర్వహణకు చెక్కులను కార్పొరేటర్‌లు ఉప్పలపాటి శ్రీకాంత్ , దొడ్ల వెంకటేశ్ గౌడ్‌లతో కలిసి మంగళవారం మియాపూర్ డివిజన్ మయూరీనగర్‌లో ఆలయ కమిటీ ప్రతినిధులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సారి దశాబ్ది బోనాలకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు , కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ పెండ్లికి ప్రభుత్వ సాయం

కేపీహెచ్‌బీ కాలనీ:పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ప్రభుత్వం సాయం చేయడం సంతోషకరమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి ఎంఆర్వో కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 235 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కృష్ణారావు, తాహసీల్దార్ స్వామితో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ...సమాజంలోని పేద కుటుంబాలలో ఆడబిడ్డ పెండ్లి చేయాలంటే.. తల్లిదండ్రులు అప్పులు చేసేవారని.. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సాయం అందించడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాస్‌రావు, పగుడాల శిరీషా బాబురావు, జూపల్లి సత్యనారాయణ, సబిహాబేగం, పండాల సతీశ్ గౌడ్, ముద్దం నర్సింహా యాదవ్, ఆవుల రవీందర్‌రెడ్డి, మహేశ్వరీ శ్రీహరి ఉన్నారు.

వరద సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

కొండాపూర్/మియాపూర్, జూలై 16: వర్షపు నీటి సమస్య తలెత్తకుండా వరద నీటి కాలువల పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం ఆయన చందానగర్‌లోని జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న వరదనీటి కాలువ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వర్షపు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాల్సిందిగా తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, లక్ష్మీనారాయణ, రాంచందర్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో తొలి ఏకాదశి

మియాపూర్:ఆషాడ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ గడియన మహావిష్ణువును ప్రత్యేక పూజించడం ద్వారా ఏడాదంతా పండుగలకు ఆహ్వానం పలకాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే గాంధీ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

– ఎమ్మెల్యే గాంధీ కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా నియోజకవర్గంలో పలు డివిజన్‌లకు చెందిన పార్టీ నేతలు, మహిళా నేతలు, కాలనీ సంఘాల ప్రతినిధులు ఆయన నివాసంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

వరదనీటి కాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న పీవో ఇంద్రసేనా

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 16 : దోమలను లార్వా దశలోనే నియంత్రించాలంటే.. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మూసాపేట సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీవో) ఇంద్రసేనా అన్నారు. మంగళవారం కేపీహెచ్‌బీ కాలనీ 3వ ఫేజ్‌లోని మహిళా మండలి భవనంలో మూసాపేట సర్కిల్ ఎంటమాలజీ, ప్రాజెక్ట్ విభాగం ఆధ్వర్యంలో దోమల నియంత్రణపై మహిళా సంఘాల సభ్యులు, సీనియర్ సిటిజన్స్‌కు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ.. కాలనీలు, బస్తీల్లో నీటి నిల్వలను ఆవాసంగా చేసుకుని దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ఇంటి ఆవరణలో పూలకుండీలు, టైర్లు, నిరుపయోగంగా ఉన్న వస్తువులతో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మహిళా మండలి సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఎంటమాలాజీ ఏఈ నాగేశ్, హెల్త్ అసిస్టంట్ భూపేందర్, సీవో సురేశ్, మహేందర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

– మూసాపేట:మూసాపేట వార్డు కార్యాలయంలో మహిళా సంఘాల సభ్యులకు దోమల నియంత్రణపై అవగాహన కల్పించారు. కాలనీలు, బస్తీలలో తిరిగి... నీటి నిల్వలు ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, నీటి నిల్వలతో దోమలు వృద్ధి చెందే విధానాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంటమాలజీ ఏఈ నాగేశ్, సీవో మురళీ, మహిళా మండలి సభ్యులు, ఆర్‌పీలు, ఎంటమాలజీ సిబ్బంది ఉన్నారు.

కూడళ్లు పరిశుభ్రంగా ఉండాలి

రహదారుల నిర్వహణ పరిశుభ్రత విషయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది మరింత చిత్తశుద్ధితో పని చేయాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్‌రెడ్డి సూచించారు. అత్యంత ప్రధానంగా శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిళ్లు సహా మిగిలిన కూడళ్లు పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షక అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జోన్ పరిధిలోని బయోడైవర్సిటీ, కొత్తగూడ, రాడిసన్ హోటల్ , మస్జీద్ బండ, కొండాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, ప్రాంతాల్లో జడ్సీ మంగళవారం పర్యటించారు. బస్తీ దవాఖాన, అన్నపూర్ణ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారిశుధ్య సిబ్బంది క్షేత్రస్థాయి విధుల్లో ఉండాలని, రహదారులను శుభ్రం చేసిన వెంటనే వ్యర్థాలను తొలగించాలన్నారు. జోన్‌లో మరిన్ని అన్నపూర్ణ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారుల పక్కన ఇసుక మట్టి సహా ఇతర వ్యర్థాలు పేరుకుపోకుండా చూడాలని రోజువారీగా శుభ్రం చేయాలని ఆదేశించారు. డీసీ నుంచి కింది స్థాయిలో ఎస్ఎఫ్ఏ వరకు పారిశుధ్య పనులను అత్యంత పకడ్బందీగా పర్యవేక్షించాలని జడ్సీ స్పష్టం చేశారు. జడ్సీ వెంట డీసీ రజనీకాంత్‌రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నగేశ్ నాయక్ ఉన్నారు. *– మియాపూర్, జూలై 16*

ఆడపిల్లలు పుట్టారని.. అదనపు కట్నం వేధింపులు

ఉరేసుకుని గృహిణి ఆత్మహత్య

దుండిగల్, జూలై 16: ఇద్దరు ఆడపిల్లలను కన్నందుకు పుట్టింటి నుంచి అదనపు కట్నం తీసుకురావాలని నిత్యం వేధింపులకు గురిచేస్తుండటంతో భరించలేని ఓ గృహిణి ఉరేసుకుని ఆత్మహత్య పాల్పడిన ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం...భోదన్ సమీపంలోని సాలంపహాడ్ గ్రామానికి చెందిన పద్మ కొడుకు ఎర్రగళ్ల గోపి కుటుంబం పదేండ్ల కిందట నగరానికి వలస వచ్చి, నగరశివారు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి దేవేందర్‌నగర్(శ్రీసాయినగర్)లో స్థిరపడింది. ఆటోడ్రైవర్‌గా పనిచేసే గోపీతో సిద్దిపేట జిల్లా,చేర్యాల మండలం, ఆకునూరు గ్రామానికి చెందిన సుంకరి భిక్షపతి, భారతి దంపతుల కూతురు అరుణ(26)తో ఆరేండ్ల కిందట వివాహం జరిగింది. వివాహ సమయంలో గోపీకి నగదుతోపాటు బంగారు ఆభరణాలు, గృహోపకరణాలు కట్నంగా ఇచ్చారు. అయితే వీరికి ముగ్గురు ఆడబిడ్డలే జన్మించడంతో గోపీ తరచూ భార్యతో ఆడపిల్లల్ని కన్నావని, అదనపు కట్నం తీసుకురావాలని వేధించేవాడు. దీంతో వేధింపులు భరించలేని అరుణ సోమవారం ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణం చెందింది. వెంటనే గోపీ తన అత్తమామలకు విషయం చెప్పాడు. ఘటనా స్థలానికి వచ్చేలోపే శవాన్ని పోస్ట్‌మార్టం నిమత్తం గాంధీకి తరలించడంతో అరుణ కుటుంబసభ్యులు, బంధువుల్లో అనుమానం వ్యక్తమయ్యాయి. తమ కూతురి చావుకు గోపీయే కారణమని, దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి తమకు న్యాయం చేయాలంటూ అరుణ తండ్రి సుంకరి భిక్షపతి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జర్నలిస్ట్‌లకు ట్రేడ్ యూనియన్‌లపై అవగాహన అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 16:జర్నలిస్ట్‌లు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విధివిధానాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం(టీయూడబ్ల్యూజే-ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు. మంగళవారం కూకట్‌పల్లిలో మేడ్చల్ మల్కాజిగిరి టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ వేదికపై టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన విరహత్ అలీని గజమాల, శాలువాతో సన్మానించడంతో పాటు రాష్ట్ర కమిటీలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర కోశాధికారి మోతే వెంకట్‌రెడ్డి, కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు రాజేశ్, గౌస్ మొయినుద్దీన్, కౌన్సిల్ సభ్యులు మామిడాల రవీందర్‌రెడ్డి, మల్కయ్య, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యూసఫ్ బాబా, కార్యదర్శి అశోక్, హెచ్‌యూజే అధ్యక్షుడు శిగ శంకర్‌గౌడ్, సలీంపాషా, తొట్ల పరమేశ్, మల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డిలను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గడిచిన పదేండ్లలో విలేకరుల సమస్యలు పరిష్కారం కాలేదని, పలుచోట్ల సమస్యలతో ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. జర్నలిస్ట్‌ల గొంతుకగా పోరాడుతున్న కె.శ్రీనివాస్‌రెడ్డికి మీడియా అకాడమీ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడం సంతోషకరమని పేర్కొంటూ.. ఇటీవలే రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో సమావేశం నిర్వహించి జర్నలిస్ట్‌ల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హుడైన ప్రతి జర్నలిస్ట్‌కు అక్రిడిటేషన్ అందాలని, మార్కెట్‌లో ఎవరికి పడితే వారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. జిల్లా కేంద్రాలుగా జర్నలిస్ట్‌లకు ఇండ్ల స్థలాలు, జర్నలిస్ట్‌ల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్‌కార్డులను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్‌రాజు, ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాంరెడ్డి, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎంఏ.కరీమ్, కార్యదర్శి రంజిత్, జిల్లా కమిటీ సభ్యులు, కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు

కుత్బుల్లాపూర్, జూలై16 : పండుగల నేపథ్యంలో అల్లర్లకు, ఇతర సంఘటనలకు పాల్పడి శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. మంగళవారం పేట్ బషీరాబాద్‌లోని డీసీపీ కార్యాలయంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకసారి తెలిసితెలియక క్షణికావేశంలో చేసిన తప్పులకు శిక్షను అనుభవించారని, తిరిగి అదే తప్పులు చేసి తిరిగి శిక్షలను అనుభవించరాదని సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్, పేట్ బషీరాబాద్ ఏసీపీలు శ్రీనివాస్‌రెడ్డి, రాములు, ఎస్‌హెచ్‌ఓలు విజయ్‌వర్ధన్, రాహుల్‌దేవ్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అదృశ్యం

జగద్గిరిగుట్ట, జూలై 16:వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అదృశ్యమయ్యారు. జగద్గిరిగుట్ట సీఐ క్రాంతికుమార్ తెలిపిన ప్రకారం.. జగద్గిరిగుట్ట పాపిరెడ్డినగర్ బీబ్లాకులో నివాసముండే వేణుగోపాల్ ప్రైవేటు ఉద్యోగి. మూడువారాల కిందట అతడి మామ శంకర్(65) వచ్చి ఆయన వద్ద ఉంటున్నాడు. కొంతకాలంగా శంకర్ మానసికస్థితి సరిగా లేదు. సోమవారం ఇంటి నుంచి బయటికి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు.

మరో ఘటనలో యువకుడు

నీరజ్(ఫైల్)

జగద్గిరిగుట్ట శ్రీరాంనగర్‌లో నాగమణి, వెంకట నారాయణ దంపతులు నివాసముంటున్నారు. వీరి కుమారుడు నీరజ్(23)హౌసింగ్‌బోర్డులోని ఓమాల్‌లో హౌస్ కీపింగ్ పనులు చేస్తాడు. మానసిక స్థితి సరిగాలేని ఇతను తరచూ వెళ్లిపోయి రెండు మూడు రోజులకు తిరిగి వచ్చేవాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 20న ఇంటినుంచి వెళ్లి తిరిగి రాలేదు. తల్లి ఫిర్యాదుతో మంగళవారం కేసు నమోదైంది.

కుత్బుల్లాపూర్‌లో గృహిణి



సమీరా(ఫైల్)

కుత్బుల్లాపూర్, జూలై16: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన ఓ గృహిణి తిరిగి ఇంటికి చేరుకోని ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కొంపల్లి సీనిప్లానెట్ రోడ్ గార్డెన్ హౌసింగ్ సొసైటీకి చెందిన అమరలీ మేఘని అతని భార్య సమీరా అమిరలీ(32)ఈ నెల 15న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతకడంతోపాటు బంధువులు, స్నేహితులను ఆరాతీసినా ఫలితం లేకపోవడంతో బాధితురాలి భర్త అమరలీ మేఘని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జైలుకు వెళ్లొచ్చినా బుద్ధి మారలేదు

కిరణ్‌రాయ్

మూసాపేట, జూలై 16: బైకు దొంగతనాలు చేస్తూ....పోలీసులకు చిక్కి పలు సార్లు జైలుకు వెళ్లొచ్చిన ఆ వ్యక్తి బుద్ధి మార్చుకోలేదు. తాజాగా ఓ బైకు దొంగతనం కేసులో కూకట్‌పల్లి పోలీసులు ఆ వ్యక్తిని అరెస్టు చేసి అతడి వద్ద 10 బైకులను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. కూకట్‌పల్లి సీఐ కె.ముత్తు తెలిపిన వివరాల ప్రకరాం... కూకట్‌పల్లికి చెందిన మార్పల్లి కిరణ్‌రాయ్ చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ఇండ్ల ముందు పార్కు చేసిన బైక్ దొంగతనాలకు పాల్పడేవాడు. రోజువారీ తనిఖీల్లో భాగంగా భాగ్యనగర్‌కాలనీలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా.. అనుమానాస్పదంగా FZ బైక్‌పై వెళ్తున్న కి